క్లుప్తంగా

25 నుంచి కంప్యూటర్ శిక్షణ

జడ్చర్ల టౌన్: సత్యసాయి మందిరంలో ఈనెల 25 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు సేవాసమితి కన్వీనర్ రామ కృష్ణ తెలియజేశారు. ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు 45రోజుల పాటు నిర్వహించే కోర్సుకు సత్యసాయి మందిరంలో సంప్రదిం చాలన్నారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భూ ఆక్రమణపై చర్యలు చేపట్టండి

జడ్చర్ల: ఈర్లపల్లి శివారులోని సర్వే నంబర్ 74లో 8 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు రికార్డులు సృష్టించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కే.వెంకటయ్య సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్రయవిక్రయాలు జరిపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భూమిని స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

దేవరకద్ర: మండల సర్వసభ్య సమావేశం మం గళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. మండల సమావేశ మందిరంలో కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ శ్రీనివాస రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. సకాలంలో హాజరుకావాలని కోరారు.

రాజ్యసభ సభ్యుడికి ఘనసన్మానం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో సోమవారం ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన డానికి వచ్చిన రాజ్యసభ సభ్యులు అనిల్‌కు మార్ యాదవ్‌ను పలువురు కాంగ్రెస్, యువ జన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కు మార్‌గౌడ్, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షులు శాంతన్నయాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసుయాదవ్, నాయకులు నందీశ్వర్, శేఖర్ తదితరులు అని ల్‌కుమార్ యాదవ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్‌లో చేరిక

హన్వాడ: మండలకేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీటీసీ సత్యమ్మ, తనయుడు పెంటయ్య, సింగిల్‌విం డో మాజీ వైస్‌చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు నర్సిములు, రాములు తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. కాంగ్రెస్ నాయకుడు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు మహేందర్, మైనార్టీసెల్ అధ్యక్షుడు షబ్బీర్, పెంట్యానా యక్, తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పరిశ్రమ నుంచి దుర్వాసన వస్తోంది



మిడ్జిల్: వేముల పరిధిలోని పెద్ద గుంట్ల తండా సమీపంలో ఉన్న కోళ్ల పరిశ్రమ నుంచి దుర్వా సన వస్తుందని, ఈగల బెడద పెరిగి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని... చర్యలు తీసుకోవాలని తండా వాసులు సోమవారం తహసీల్దార్ రాజునాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఎంపీపీ సుదర్శన్, నాయకులు భాస్కర్, వశ్యనాయక్, నరేష్, రాజశేఖర్, శ్రీని వాస్, తిరుపతి, గోరియా, మోతీ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ఠాపన

భూత్పూర్: మున్సిపాలిటీలోని సిద్ధాయిపల్లిలో సోమవారం శ్రీఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే మధుసూద న్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాల్‌కోటి, సేవాదళ్ రాష్ట్ర నాయకుడు అబుబాకర్ సిద్దిఖీ, విజయ్ గౌడ్, పవన్‌కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు



భూత్పూర్: మున్సిపాలిటీతో పాటు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం నారాయణపేట జిల్లాలో జరిగిన జనజాతర సభకు తరలి వెళ్లారు. ఓబీసీ మండల అధ్యక్షుడు జైదు శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.

నవాబుపేట: మండలంలో ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున సీఎం రేవంత్‌రెడ్డి సభకు తరలివెళ్లారు. రాజేష్, లింగం, నర్సిం హ, సత్యం తదితరులు ఉన్నారు.

మామిడి రైతు విలవిల

- కోతకు ముందే నేలరాలుతున్న కాయలు
- ప్రభుత్వం ఆదుకోవాలంటూ వేడుకోలు



నేలరాలిన మామిడికాయలు



పసుపురంగు రోగంతో మామిడి కాయలు

మహమ్మదాబాద్: వ్యవసాయానికి అనుబంధంగా పెంచుకుంటున్న మామిడి తోటలు రైతుల పాలిట శాపంగా మారాయి. కోతకు ముందే కాయలు రోగా లతో నేలరాలుతుండడంతో తీరని నష్టం కలుగు తోంది. దీంతో రైతులు విలవిల లాడిపోతున్నారు. పూతదశలో ఆశలు చిగురించేలా చేసిన తోటలు పిం దే, కాయల దశకు వచ్చేసరికి రాలిపోతూ రైతులు నిరాశలో కూరుకుపోయేలా చేస్తున్నాయి. ఉమ్మడి మండల వ్యాప్తంగా దాదాపు 700ల ఎక రాల్లో రైతులు మామిడితోటలు సాగు చేస్తున్నారు. కాగా ఈసారి ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే అవకాశం కనిపించడం లేదు. కాయలు, పిందెలు రోగంతో నేలరాలుతున్నాయి. కాగా మామిడి తోటల్లో పూత, పిందె దశలో తేనెమంచు పురుగులు వ్యాపిస్తున్నాయి. పూతలో ఉన్న రసాన్ని పీలుస్తు న్నాయి. దీంతో నిస్సారవంతంగా మారి పూత, పిం దెలు రాలిపోతున్నాయి. దీనికి తోడు రోగం వచ్చి పసుపురంగులోకి మారి నేలరాలుతుండడం మరిం త నష్టాన్ని కలిగిస్తోంది. దీంతో రైతులు కలవరప డుతున్నారు. కాగా ఈ ఏడాది ఉష్ణోగ్రతలు అత్యధి కంగా ఉండటంతో భూగర్భజలాలు అడుగంటి పోయి చెట్లకు సరిపడు నీరు, తేమశాతం లభిం చడం లేదు. ఫలితంగా పిందెలు రాలే పరిస్థితులు తలెత్తుతున్నాయని హార్టికల్చర్ అధికారులు తెల్పు తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు తీవ్రంగా నష్టపో తున్నామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



నాకు రెండెకరాల్లో దాదాపు 100కుపైగా మామిడి చెట్లు ఉన్నాయి. కానీ ఆశించినంత పంట చేతికిరాలేదు. తోటలపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. ఈ సారి వింతరోగా లతో ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం లేకపోయింది. పెట్టుబడులు పెట్టి శ్రమించి తోటలను పెంచుకున్నా నష్టాలు తప్పడంలేదు. ప్రభుత్వం ఆదుకుంటే బాగుంటుంది.

– వెంకటయ్యగౌడ్, రైతు, మహమ్మదాబాద్

పెట్టుబడి కూడా కష్టమే



ఏటా రైతుల దగ్గరి నుంచి తోటలను పూత పిందె దశలో తీసుకుని కాయలు కోసి మార్కెట్‌కు తరలిస్తుం టాను. ఈ సారి దాదాపు 15 ఎకరాల్లో రూ. 4లక్షలకు కొనుగోలు చేశాను. కానీ రోగం వచ్చి పూతదశలో 90శాతానికిపైగా రాలిపోయింది. పిందెలు సైతం నేలరాలుతు న్నాయి. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

– జూలపల్లి కేశవులు, తోటల వ్యాపారి, గాధిర్యాల్

ఈ సారి రైతులకు నష్టమే

ప్రతీ సంవత్సరం కంటే ఈసారి మామిడి రైతులకు ఎక్కువగా నష్టాలు వస్తున్నట్లు గమనిస్తున్నాం. తోటల సాగులో పూత, పిందె దశలో అధికారుల సూచనలు సలహాలతో మందులు పిచికారీ చేయాల్సి ఉంటుంది. ఈ సారి ముఖ్యంగా తేనెమంచుపురుగు, పసుపురోగం తో ఎంతో నష్టం వచ్చింది. దీనికి తోడుగా అత్యధికం గా ఉన్న ఉష్ణోగ్రతల కారణంగా పూత, పిందెలు, కాయలు రాలి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ దశల్లో లిమిడాక్లోరోప్రైడ్, ప్లానోఫిక్స్ మందు లను పిచికారీ చేసుకోవాలి. నష్టపోయిన రైతుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం.

– చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి, గండేడ్

ముగిసిన ఆలయ వార్షికోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం గణేష్‌నగ ర్‌లోని షిరిడీసాయి ఆలయ 16వ వార్షికోత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి. ఉదయం సుప్రభాత సేవ, కాగడహారతి, 21 కలశాలతో స్వామివారికి అభిషేకం, దత్తాత్రేయ మహామంత్ర సాయి మూల అనుష్టాన హోమాలు, కుంభాభిషే కం, పూర్ణాహుతి పూజలు, స్వామివారి పల్లకీసేవ నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వార్షికోత్సవ పూజల్లో ఆలయ ధర్మకర్త పద్మజా గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతిలో పాల్గొన్న భక్తులు

రామలింగేశ్వరుడి హుండీ లెక్కింపు



లెక్కింపులో పాల్గొన్న ఆలయ సిబ్బంది



దేవరకద్రలో..

భూత్పూర్: కందూర్ రామలింగేశ్వర స్వామి ఆల యంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహిం చారు. కాగా రూ.4,18,110 ఆదాయం వచ్చినట్లు ఈఓ రాజేశ్వర శర్మ తెలిపారు. శివరాత్రి నుంచి ఉగాది పండుగ వరకు జరిగిన బ్రహ్మోత్సవాల సం దర్భంగా భక్తుల నుంచి ఆదాయం సమకూరింద న్నారు.

ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలయంలో..

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్ప య్యస్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. కాగా రూ. 2,11,702 ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఎండో మెంట్ ఇన్‌స్పెక్టర్ వాసు, సూరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, ఆంజనేయులు, నరేష్, వెంకటయ్య, వేణుగోపాల్‌రెడ్డి, రఘు, జవహర్, బీరన్న, మల్లేశ్, వీరన్న, వీరారెడ్డి, శ్రీనివాస్ సాగర్, అర్చకులు నాగరాజుస్వామి, నాగభూషణంస్వామి, సేవా సమితి మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కౌన్సిలర్లు కమిషనర్ రాజయ్యకు వినతిపత్రం సమర్పించారు. సమస్యలపై సోమవారం ఆయన దృష్టికి తీసుకువ చ్చారు. ప్రధానంగా చెత్తబండ్ల నిర్వహణ సరిగాలేద ని, తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింద న్నారు. పారిశుద్ధ్య లోపాలు తీవ్రంగా ఉన్నాయని, మురుగు కాల్వలను శుభ్రపరచడం లేదన్నారు. ఇలా అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, శశికిరణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డువెడల్పులో అక్రమంగా కూల్చివేతలు!

మహమ్మదాబాద్: మహబూబ్‌నగర్– చించోళీ హైవేరోడ్డు వెడల్పు పనుల్లో అక్రమ కూల్చివేతలు జరుగుతున్నా పట్టించుకునే అధికారులే కరు వయ్యారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతు న్నారు. మహమ్మదాబాద్, మొకర్లాబాద్, నంచర్ల క్రాస్‌రోడ్డు సమీపంలో పలువురు బాధితులు ఇళ్లను నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేస్తున్నారని ఫిర్యాదులు చేశారు. తాజాగా మొకర్లాబాద్‌లో నీరటి లక్ష్మయ్య తన ఇల్లునూ అక్రమంగా కూల్చారని సోమవారం సాయంత్రం రోడ్డువెడల్పు సిబ్బందితో వాపోయారు. విషయమై ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మీడియాకు తెలి పారు. విషయంపై ఆర్‌అండ్‌బీ డీఈ రమేష్‌ను వివ రణ కోరగా రోడ్డు వెడల్పును బట్టి మధ్య నుంచి అటూ ఇటూ 50 ఫీట్లు మాత్రమే తీసుకుంటామ న్నారు. ఒకవేళ కొంత అవసరం కోసం జరిగినా దాన్ని లెక్కగట్టి నష్టపరిహారం అందిస్తామన్నారు. ఇళ్లు కోల్పోయినవారికి నష్టం జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. మొకర్లాబాద్‌లో మంగళ వారం పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



మొకర్లాబాద్‌లో ఇంటికూల్చివేత

ట్రాక్టర్, బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

గండేడ్: ఎదురెదురుగా ట్రాక్టర్, బైక్ ఢీ కొని ఇద్దరు గాయపడిన ఘటన మండలంలో చోటు చేసుకుం ది. 108 సిబ్బంది వివరాల ప్రకారం.. జంగంరెడ్డి పల్లికి చెందిన నరేష్, స్వప్న బైక్‌పై నంచర్లగేట్ వైపు వెళ్తుతున్నారు. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ప్రమాద వశాత్తు ఢీకొనడంతో ఇద్దరి కాళ్లు విరిగి తీవ్ర గాయా లయ్యాయి. దీంతో వారిని 108లో మహబూబ్‌న గర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

దోమల నివారణకు ఫాగింగ్



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 6, 7, 8వ వార్డులలో సోమవారం రాత్రి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యం లో శ్రీనివాసకాలనీ, పద్మావతీకాలనీ, వడ్డెరబస్తీ, ధనలక్ష్మీకాలనీ, టీచర్స్‌కాలనీ తదితర ప్రాం తాలలో ప్రత్యేక వాహనం ద్వారా ఈ కార్యక్రమం చేపట్టారు.

చింతచెట్టుకు మంటలు

మిడ్జిల్: కొత్తపల్లిలో ఏళ్లనాటి చింతచెట్టు ప్రమాదవ శాత్తు మంటలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు జడ్చర్ల ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీం తో వారు సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి, రాం చంద్రయ్య, రాజేందర్‌నాయక్, రవికుమార్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల జయంతి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లతో రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో మంగళ వారం జరగనున్న మహనీయుల జయంతి వేడుక లకు సంబంధించిన పోస్టర్‌ను రిజిస్ట్రార్ మధుసూ దన్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ భారత జాతి నిర్మాణం కోసం అంబే ద్కర్, పూలే, జగ్జీవన్‌రాంలు ఎంతో కృషి చేశారని, వారి జయంతిని నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. ముఖ్య అతిథిగా వీసీ లక్ష్మీకాం త్‌రాథోడ్, రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు పాల్గొంటారని తెలి పారు. ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, జైపాల్‌రెడ్డి, శ్రీపతి రావు, బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల్లో రాష్ట్రాన్ని ఆగం చేశారు



మాట్లాడుతున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ: వంద రోజుల్లో ఆరు పథకాల అమలం టూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని ఆగం చేసిన కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్ని కల్లో తిరస్కరించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలకేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి తదితరులతో పాటు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరువు తాండవిస్తోందని, కరెంటు కోతలు పెరగ డంతో పంటలు ఎండి రైతుల ఆత్మహత్యలకు దారి తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ విజయనిర్మల, ఎంపీపీ బాల్‌రాజు, మం డల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, నాయకులు కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌రావును కలిసిన నాయకులు..

హన్వాడ: మండలకేంద్రంలో సోమవారం మాజీ మంత్రి హరీష్‌రావు స్థానిక నాయకులతో కరచా లనం చేశారు. కోస్గిలో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొని అనంతరం తిరుగు పయనంలో దారిలో బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

జడ్చర్ల: అగ్నిప్రమాదాల విషయంలో అప్రమత్తం గా ఉండాలని జడ్చర్ల ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జ్ శ్రీకాం త్‌రెడ్డి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల సం దర్భంగా సోమవారం స్థానిక కొత్త బస్టాండ్‌లో ప్రయాణికులకు అగ్నిప్రమాదాల నివారణపై అవ గాహన కల్పించారు. ఆయా ప్రాంతాలలో వాల్‌పో స్టర్లను అతికించి, కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో వెంటనే 101 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచిం చారు. అనంతరం అగ్నిప్రమాదాల సమయంలో వాటర్ డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమంలో స్థానిక ఎస్ఐ అశోక్‌కుమార్, రాజేందర్ నాయక్, రవికుమార్, రాంచంద్రయ్య, ఖాజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న ఇంద్రయ్యసాగర్

అడ్డాకుల: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగట్టాలని జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇం ద్రయ్యసాగర్ అన్నారు. మూసాపేట మండలం లోని దాసర్‌పల్లి, నందిపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, సిం గిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, శివరా ములు, దాసర్‌పల్లి రాజు, రవివర్ధన్, ఆంజనే యులు, మనోహర్ తదితరులు ఉన్నారు.

రైతు నిర్లక్ష్యంతో సామగ్రి దగ్ధం

భూత్పూర్: మూసాపేట మండలం పోల్కంపల్లి శివారులో రైతు నిర్లక్ష్యంతో రూ.లక్ష విలువ గల విద్యుత్, వ్యవసాయ సంబంధ పరికరాలు కాలి బూడిదైనట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాలు ఇలా.. జానంపేటకు చెందిన రైతు రాంకుమార్ పొలం వద్ద ఉన్న మొదళ్లు నిప్పు పెట్టి వెళ్లి పోయారు. దీంతో గడ్డి అంటుకుంటూ మంటలకు పక్క పొలాలకు వ్యాపించాయి. గమనించిన రైతులు జానంపేట గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే జానంపేటకు చెందిన ఆంజ నేయులు, పొల్కంపల్లికి చెందిన వెంకటయ్యకు చెం దిన మూడు కరెంట్ స్టార్టర్ బాక్స్‌లు, సర్వీస్ వైర్లు, స్ప్రింక్లర్ పైపులు కాలి బూడిదయ్యాయి. వీటి విలువు దాదాపు రూ.లక్ష ఉంటుందని బాధితులు తెలిఆపారు. కాగా మంటలు పైకి ఎగిసి పడటంతో 11కేవీ విద్యుత్తు వైర్లు సైతం కాలిపోయి కింద పడి పోయాయి. అయితే సరఫరా నిలిచిపోవడంతో ఎలాంటి నష్టం జరగలేదు.



దగ్ధమైన స్టార్టర్ బాక్స్‌లు

విజయం కోసం సమష్టిగా కృషిచేయాలి

చిన్నచింతకుంట: కాంగ్రెస్ విజయం కోసం సమ ష్టిగా కృషిచేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం దమగ్నాపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మండల ఎన్నికల సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. చిన్న చింతకుంటకు సుధాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, దామో దర్, లాల్‌కోట, బండర్‌పల్లికి నరేందర్‌రెడ్డి, చిన్నవ డ్డేమాన్‌కు కథలప్ప, పెద్ద వడ్డెమాన్‌కు మహిమూద్, అల్లీపురంనకు ఎస్ వెంకటేష్, గూడూర్ సురేష్, మద్దూర్‌కు శేఖర్, తండాలకు బలరాం నాయక్, ఏదులాపూరనకు వి.శివకుమార్, ఉంద్యాలకు సురేందర్‌రెడ్డి, నెల్లికొండికి రాఘవేందర్‌రెడ్డి, అమ్మ పురంనకు విజయసారథ్‌రెడ్డి, పల్లమర్రికి శ్రీనివాస్‌రెడ్డి, కురుమూర్తికి గంజి బాల్‌రాజు, సీతా రాంపేటకు వెంకటేష్ యాదవ్, దమగ్నాపురంనకు టి.వెంకటేష్, పర్దిపురంనకు మొగిలన్నలను ఎన్ను కున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అరవింద్‌కుమార్ రెడ్డి పాల్గొ న్నారు.



దమగ్నాపురంలో మాట్లాడుతున్న సంపత్ కుమార్

కల్యాణోత్సవానికి ఆలయాల ముస్తాబు

జడ్చర్ల టౌన్: శ్రీరామనవమి పురస్కరించుకుని మండలంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పట్టణంలోని పాతబజార్ హనుమాన్ ఆలయంలో కళ్యాణోత్సవం నిర్వహిం చేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. పాతబజార్‌వాసులతోపాటు పట్టణంలోని వివిధ ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కాను న్నారు. వారందరికి తగినట్లుగా ఆలయంలో చలువ పందిళ్లు వేస్తున్నారు. ఇక రాంమందిరం, వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయం, సకలదేవతల ఆల యం, పంచముఖిహిల్స్, విజయ్‌నగర్‌కాలనీ, హౌజింగ్‌బోర్డు కాలనీల్లోనూ వేడుకగా కల్యాణోత్సవం జరిపించేందుకు ఆయా ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. మండలంలోని వల్లూరు, ఉదండాపూర్ గ్రామాల్లో గత ఐదే ళ్లుగా ఈసారి చివరి కల్యాణోత్సవం అంటూ భక్తిశ్రద్ధలతో వేడుక నిర్వహిస్తూ వస్తున్నారు. మండలంలోని కోడ్గల్, బూరెడ్డిపల్లి, నాగసాల, గొల్లపల్లి, గంగా పురం గ్రామాల్లోనూ సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబయ్యాయి.

జోరుగా 'ఉపాధి' పనులు



పనులు చేస్తున్న కూలీలు

దేవరకద్ర: మండలంలో ఉపాధి పనులు జోరుగా సాగుతున్నాయి. అదనపు భృతిని ప్రభుత్వం ప్రకటించడంతో కూలీలు జోరుగా పనుల్లో పాల్గొం టున్నారు. సోమవారం పట్టణానికి సమీపంలోని మల్లెల పాపయ్య కుంట వద్ద పనులు కొన సాగాయి. కుంటలో ఒండ్రు మట్టి, ముళ్ల చెట్ల తొల గింపు చేపడుతున్నారు. డోకూర్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి రోడ్డుకు అడ్డం గా ఉన్న ముళ్ల చెట్ల తొలగింపు పనులు కొనసా గాయి. పనులను ఏపీఓ సంజీవ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు పర్యవేక్షణ చేశారు.

చలివేంద్రం ఏర్పాటు



ధన్వాడ: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ సాయిప్రకాష్ ప్రారంభించారు. వేసవిలో ఎండలు అధికమవడంతో ప్రయాణికులు, ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బాల స్వామి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.